06ATP27_06ATP27.qxd 06-11-2023 PM 10:58 Page 1



# గో బ్యాక్ జగన్..

**- రాయలసీమ ద్రోహి జగన్ - టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత**

పెనుకొండ, నవంబర్ 6 ప్రభాతవార్త



మాట్లాడుతున్న టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత

రాయలసీమ ద్రోహి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత అన్నారు. సోమవారం పట్టణంలోని తన కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి రాయలసీమలో పర్యటించే అర్హత లేదన్నారు. రాయలసీమ ప్రజలు, రైతులకు సమాధానం చెప్పాలని తెలుగుదేశం తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. తీవ్ర కరువు, దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయని, రైతులను ఆదుకుని వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం ఏ మొహం ప ఎట్టుకుని రాయలసీమలో పర్యటిస్తున్నారని ఆమె ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి రాయలసీమలో పర్యటించే అర్హత లేదని మండి పడ్డారు. గో బ్యాక్ జగన్ అంటూ ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాధవనాయుడు, మాజీ జడ్పిటిసి వెంకటరమణ, మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు, గుట్టూరు మాజీ సర్పంచు సూర్యనారాయణ, ఎర్రమంచి మాజీ సర్పంచి సోము, త్రివేంద్ర నాయుడు, బాబుల్‌రెడ్డి, ఐ టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మంజునాథ్, శ్రీనివాసులు పోతన్న, రాము, రాజేష్, రవి, శ్రీకాంత్, పోతులయ్య తదితరులు పాల్గొన్నారు.

## మరదాసనపల్లిలో విద్యుత్ షాక్‌సర్క్యూట్



కాలి బూడిదై పోయిన విద్యుత్ మీటర్

పావగడ, నవంబర్ 6 ప్రభాతవార్త

పావగడ తాలూకాలోని మరదాసనహల్లిలో సోమవారం తెల్లవారు జామున హై టెన్షన్ విద్యుత్ వైర్లు ఒకదానిపై ఒకటి పడటంతో అధిక ఓల్టేజీతో విద్యుత్ షార్ట్ సరూ క్యూట్ నెలకొన్నది దీనితో దాదాపు 50 ఇళ్లలో మీటర్లు, ఫ్రిజ్లు, టీవీలు, ఫ్యాన్లు తదితర వస్తువులు కాలిపో యాయి. సంఘటన స్థలానికి విద్యుత్ శాఖ అధికారులు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

## పావగడ తాలూకాలో గడ్డి కేంద్రాలను ఏర్పాటు చేయాలి

**రైతు సంఘం నాయకులు డిమాండ్**

పావగడ, నవంబర్ 6 ప్రభాతవార్త



పశువైద్యాధికారికి వినతి పత్రం అందిస్తున్న రైతు సంఘం నాయకులు

పావగడ తాలూకాలో వర్షాలు లేక గడ్డితో పశువులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని తాలూకాలోని నాలుగు హోబిళీలలోను గడ్డి కేంద్రాలను గోశాలలను ఏర్పాటు చేయాలని రైతు సంఘం తాలూకా అధ్యక్షుడు నరసింహారెడ్డి ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. గడ్డి కేంద్రాలతో పాటు గడ్డి విత్తనాలను కూడా గడ్డి కేంద్రాల ద్వారా పంపిణీ చేయాలని కరువులో మూగజీవాలను ఆదుకోవాలని కోరారు. ఈ విషయంపై స్థానిక పశువైద్యాధికారికి, జపానంద స్వామిజీకి వినతిపత్రాలను అందజేశారు.

## కాంగ్రెస్ పార్టీపై ఆదరాభిమానాలు తగ్గలేదు

**- మాజీ ఎమ్మెల్యే సుధాకర్**

అగళి, నవంబర్ 6 ప్రభాతవార్త



గ్రామ గ్రామంలో పర్యటిస్తున్న మాజీ ఎమ్మెల్యే సుధాకర్

ప్రజల ఆశీస్సు కోసం ముందడుగు కోసం సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి ఆదేశాల మేరకు గ్రామాల్లో పర్యటి తిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే సుధాకర్ తెలిపారు. సోమవారం బొమ్మాసనపల్లి, కోడిపల్లి, జంగమరపల్లి, దాసే గౌడన పల్లి తదితర గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యేతో పాటు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకోవడంతోపాటు కాంగ్రెస్ పార్టీతోపాటు ప్రజలకు ఉన్న అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. అదే విధంగా రైతు సమస్యలను వర్షాభావ పరిస్థితులను కాంగ్రెస్ కార్యకర్తలతో, ప్రజలతో చర్చించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో ఆధరాభిమానాలు తగ్గలేదని, గతంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మాజీ మంత్రి రఘువీరారెడ్డి వల్ల నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని, రఘువీరారెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలు నేటికి గుర్తిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో మడకశిర నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తుందని సుధాకర్ అన్నారు. అందుకు మీ ఆశీర్వాదాలు, ఆశీస్సులు తప్పనిసరిగా ఉండాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమరేపల్లి, మాజీ సర్పంచు రాజు, వన్నేష్‌గౌడ్, త్యాగరాజు, మారుతి, సన్నప్ప, నరసప్ప, మాజీ ఎంపిటిసి చిక్కప్ప, కన్వీనర్ లోకేష్, వన్నేష్, చిక్కవన్నప్ప, రాము, మాజీ సర్పంచులు నరసింహప్ప, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరు వర్గాల ఘర్షణలో 19 మందిపై కేసులు

అగళి, నవంబర్ 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని కదిరేపల్లి గ్రామానికి చెందిన ఎంపిటిసి భర్త బసవరాజు-వాలెంటీర్ వేద వర్గాల మధ్య ఘర్షణ జరగడంతో బసవరాజు ఫిర్యాదు మేరకు వేద, కిరణ్, తిమ్మరాజమ్మ, రమేష్ అనే వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై లావణ్య తెలిపారు. అదే విధంగా వాలెంటీర్ వేద ఫిర్యాదు మేరకు 15 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై లావణ్య తెలిపారు. బసవరాజు తదితరులకు సోమవారం వేద, కిరణ్, తిమ్మరాజు, రమేష్ అనే వారిని మడకశిర జెఎస్ఎంసి కోర్టు ముందు హాజరు పర్చినట్లు ఎస్సై తెలిపారు.

## ట్యాంకులు మరమ్మత్తు చేసి నీరు సరఫరా

వార్త ప్రభావం

అగళి, నవంబర్ 6 ప్రభాతవార్త

గత నెల 29వ తేదిన వార్త దినపత్రికలో వెలువడిన వాటర్ ట్యాంకు వద్ద మంచి నీరు లేక వెలవెల అనే శీర్షికన వెలువడిన కథనానికి మిత్ర గ్రూప్ వారు స్పందించి మండల కేంద్రంలోని నీరు సరఫరాకాని రెండుచోట్ల ట్యాంకులను మరమ్మత్తు చేయించి ఆదివారం నుంచి ప్రజలకు మంచి నీటిని సరఫరా చేస్తున్నారు.

## ఉపాధ్యాయురాలి మృతి



మృతి చెందిన కృష్ణవేణి (ఫైల్‌ఫోటో)

గుత్తి, నవంబర్ 6 ప్రభాతవార్త : పట్టణంలోని కోటలో నివాసం వుంటున్న కృష్ణవేణి (46) అనే ఉపాధ్యాయురాలు సోమవారం మృతి చెందింది. ఈమె కొజ్జేపల్లి పాఠశాలలో సోషల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. ఆమె భర్త రామాంజినేయులు ఆర్అండ్‌బి శాఖలో విధులు నిర్వహిస్తున్నారు. కామెర్ల వ్యాధితో బాధపడుతూ ఆమె మృతి చెందినట్లు తెలుస్తోంది. ఈమె మరణం పట్ల చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, మండల ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, పట్టణ కన్వీనర్ హుసేన్‌పీరా, కౌన్సిలర్ నజీర్‌అహమ్మద్, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ ఫయాజ్, ఉపాధ్యాయ సంఘాల వారు, ఉపాధ్యాయులు సంతాపం తెలిపారు.

## వై.ఎస్.జగన్ ప్రజా సంకల్ప పాదయాత్ర చారిత్రాత్మకం..!

**-ప్రారంభించి 6 సంవత్సరాలైన సందర్భంగా వైఎస్సార్‌సీపీ సంబరాలు**

ఉరవకొండ, నవంబర్ 6 ప్రభాతవార్త



దివంగత సీయం వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళలర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ప్రతిపక్ష నేతగా వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రజా సంకల్ప పాదయాత్ర చారిత్రాత్మకమని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. ప్రజా సంకల్ప యాత్ర ప్రారంభించి 6 సంవత్సరాలైన సందర్భంగా సోమవారం ఉరవకొండలో వైఎస్సార్ సీపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. స్థానిక ప్రధాన కూడలిలోవున్న దివంగత సీయం వై.ఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి అక్కడే కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి 2017 నవంబర్ 6న ప్రజా సంకల్పయాత్ర చేపట్టి రాష్ట్రమంతటా 341 రోజులపాటు 3,648 కిలోమీటర్లు నడిచి దాదాపు 2 కోట్ల మంది ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకున్నారన్నారు. ఇప్పటివరకు దేశంలోని ఏ రాజకీయ పార్టీ నాయకుడు చేయని అతిపెద్ద పాదయాత్ర అదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీనుగ లలిత, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, వైస్ ఎంపీపీ యం.నరసింహులు, మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ బోయ సుశీలమ్మ, ఎంబీసీ, కురుబ కార్పొరేషన్ల రాష్ట్ర డైరెక్టర్లు జోగి వెంకటేష్, కె.గోవిందు, మాజీ జెడ్పీటీసీ ఎస్.తిప్పయ్య, పార్టీ పట్టణ అధ్యక్షులు ఏ.సి.ఎర్రిస్వామి, మండల సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, జేసీఎస్ కన్వీనర్ బి.ఆసీఫ్, పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు యం.బసవరాజు, మండల కో ఆప్షన్ సభ్యుడు పామిడి సలీమ్, వార్డు సభ్యులు వేల్పుల వాసుదేవుడు, ఎంపీటీసీలు ఈడిగ ప్రసాద్, జి.వన్నూరుసాబ్, టి.వెంకటేష్, ఈశ్వర్‌బాబు, నాయకులు అంగదాల అంజి, బి.మల్లికార్జున, హనుమప్ప, ఓబులేసు, దాదు, పచ్చి రవి, ఖలంధర్, జోగి భీమా, ప్రకాష్, రఫీక్ పాల్గొన్నారు.

## వేరుశెనగ పంట పొలంలో పంటకోత ప్రయోగం

ఉరవకొండ, నవంబర్ 6 ప్రభాతవార్త



పంటకోత ప్రయోగం నిర్వహిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని రాచర్ల గ్రామంలో సోమవారం రైతు చెంచు ఎర్రిస్వామి బోరు కింద సాగుచేసిన వేరుశెనగ పంట పొలంలో పంట కోత ప్రయోగం జరిగింది. 5 ఇన్‌టు 5 మీటర్ల పరిధిలో పంటను తొలగించి కాయలను తూకం వేయగా 2,650 గ్రాములుగా నమోదైంది. దీంతో అధికారులు పంట దిగుబడి వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు డీవైఎస్ఓ సాంబశివుడు, ఉరవకొండ ఏఎస్ఓ హేమావతి, ఆర్బీకే సిబ్బంది చిక్కన్న, రైతులు పాల్గొన్నారు.

## గుత్తిలో వైకాపా సంబరాలు

గుత్తి, నవంబర్ 6 ప్రభాతవార్త



వైకాపా నేతలు కేక్ కట్ చేస్తున్న దృశ్యం

సిఎం జగన్ ప్రజా సంకల్పయాత్ర పేరుతో పాదయాత్ర చేపట్టి 6 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సోమవారం గుత్తిలో ఆ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక గాంధీచౌక్ వద్ద వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఇడుపులపాయ నుండి ఇచ్చాపురం వరకు చేసిన యాత్రలో తెలుసుకున్న ప్రజా సమస్యల పరిష్కార కోసం జగన్ 98 శాతం కృషి చేశారని వారు పేర్కొన్నరు. ఈ కార్య క్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, మండల ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, పట్టణ, గ్రామీణ కన్వీనర్లు హుసేన్‌పీరా, గోవర్ధన్‌రెడ్డి, సచివాలయం కన్వీనర్ రంగస్వామి, కౌన్సిలర్లు శివ, వరదరాజులు, నరేష్, రమణ, నజీర్, నాయకులు క్రషర్ మధుసూధన్‌రెడ్డి, గురుప్రసాద్‌యాదవ్, బేడల వెంకటరాముడు, మల్లయ్య, ఫయాజ్, సునీల్, చెన్నాబీ, పాల్గొన్నారు.

## గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరిత్యా నేరం

ఉరవకొండ, నవంబర్ 6 ప్రభాతవార్త



గర్భస్త లింగనిర్ధారణ పరీక్షలపై అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య సిబ్బంది

గర భ్రస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరిత్యా నేరమని పెద్ద కౌకుంట్ల పీహెచ్‌సీ హెల్త్ ఎడ్యుకేటర్ యు.వెంకటరమణ అన్నారు. పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని షేక్షానుపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పి.వి.అనికేత్ పర్యవేక్షణలో అవగాహన ర్యాలీ, సదస్సు నిర్వహించారు. వెంకటరమణ మాట్లాడుతూ పురుషులకంటే స్త్రీల సంఖ్య గణనీయంగా తగ్గిపోతూ ఉందని దీనికి కారణం మగ పిల్లవాడే వారసుడుగా ఉండాలన్న మూఢనమ్మకమేనన్నారు. ఎక్కడైనా గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకున్నా, చేసినా, ప్రోత్సహించినా వారిపై 1994 చట్ట ప్రకారం జరిమానాతోపాటు జైలుశిక్ష విధించబడుతుందన్నారు. స్త్రీ భ్రూణ హత్యలకు పాల్పడే నర్సింగ్ హోములు, స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్‌ఈఓ గోవిందు, సూపర్‌వైజర్లు చౌడప్ప, నాగరత్న, ఎంఎల్‌హెచ్‌పీ చందన, ఏఎన్ఎం వరలక్ష్మి, ఆరోగ్య సహాయకుడు నాగరాజు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో ఫుట్‌బాల్ రాష్ట్ర జట్టుకు గుత్తి విద్యార్థిని ఎంపిక



జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థిని

గుత్తి, నవంబర్ 6 ప్రభాతవార్త

జాతీయ స్థాయిలో జరగనున్న అండర్-19 ఫుట్‌బాల్ పోటీల్లో రాష్ట్రం తరుపున ప్రాతినిథ్యం వహించేందుకు స్థానిక ఆదర్శ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థిని మమత ఎంపికైంది. ఇటీవల జిల్లా కేంద్రంలో జరిగిన పోటీల్లో ఆమె ప్రతిభ చాటి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఉషారాణి తెలిపారు. ఆర్థిక పరిస్థితి బాగలేనప్పటికి పట్టుదలతో రాణించి జాతీయస్థాయికి ఎంపిక కావడం పట్ల అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఆమె అంతర్జాతీయస్థాయిలో రాణించాలని వారు ఆకాంక్షించారు.

## నేడు ప్రత్యేక విద్యుత్ అదాలత్

**గుత్తి, నవంబర్ 6 ప్రభాతవార్త** : గుత్తిలోని ట్రాన్స్‌కో కార్యాలయంలో మంగళవారం ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహించనున్నట్లు ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ రాజశేఖర్ తెలిపారు. గుత్తి వినియోగదారుల సమస్యల పరిష్కారవేదిక ఛైర్మన్ శ్రీనివాసాంజనేయులుతో పాటు కమిటీ సభ్యులు, విద్యుత్‌శాఖ అధికారులు హాజరవుతారన్నారు. వినియోగదారులు తమ సమస్యల పరిష్కారం కోసం వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలన్నారు. డివిజన్ పరిధిలోని వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## యూట్యూబ్ వీడియోలపై ఉన్న శ్రద్ధ ప్రజలపై లేదా

**- ఎమ్మెల్యే కేతిరెడ్డిపై పరిటాల శ్రీరామ్ ఫైర్**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్

ధర్మవరం,నవంబర్ 6,ప్రభాతవార్త:

యూట్యూబ్‌లో వీడియోలపై ఉన్న శ్రద్ధ నియోజకవర్గ ప్రజా సమస్యల పట్ల లేకపోయేనే కేతిరెడ్డి అంటూ ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఎద్దేవ చేశారు.సోమవారం ధర్మవరం టిడిపి పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసిపి నాయకులు ధర్మవరంలో చేసింది సామాజిక సాధికార బస్సు యాత్ర కాదని... అది జగన్ భజన యాత్ర అని పరిటాల శ్రీరామ్ కామెంట్ చేశారు.వైసిపి బస్సు యాత్రతో పాటు ఎమ్మెల్యే కేతిరెడ్డి చేసిన వ్యాఖ్యల మీద ఘాటుగా స్పందించారు.బస్సు యాత్రలో పాల్గొన్నావారంతా తమకు ఇన్ని పదవులు ఇచ్చారు,అన్ని ఇచ్చారని జగన్ భజన చేశారన్నారు.గతంలో టిడిపి హయాంలో కులాల వారిగా కార్పోరుషన్లకు రుణాలు,పని ముట్లు ఇతర సాయం అందించి వారు ఆర్థికంగా ఎదిగేందుకు ఉపయోగం చేకూర్చారని అన్నారు.కానీ మీకున్న పదవులు కేవలం నేమ్ బోర్డులు వేసుకునేందుకు మాత్రమే పరిమితన్నది మీకు కూడా తెలిసిన సత్యమన్నారు.

**వాస్తవాలు మాట్లాడు కేతిరెడ్డి :** బస్సు యాత్ర సందర్భంగా కేతిరెడ్డి సామాజిక న్యాయం లాంటి గొప్ప గొప్ప వ్యాఖ్యలు చేశారని,కానీ మన ధర్మవరం నియోజకవర్గంలో నువ్వు ఏ కులానికి న్యాయం చేశావన్నది చెప్పాలన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసిలను హింసిస్తూ వారిఆస్తులు సంపాదించుకున్నావన్నారు.మీ నాయకులు ఎస్టీల బోర్లు పూడిస్తే ఏ రోజైనా స్పందించావా అని నిలదీశారు.బీసిలు,వైశ్యులు ఇళ్లు కూల్చినప్పుడు ముదిగుబ్బలో ముస్లింల స్మశానవాటికను కబ్జాచేసినప్పుడు,అలాగే బీసిభూములను ఆక్రమించుకున్నప్పుడు ఎక్కుడున్నావని ప్రశ్నించారు.ధర్మవరం పట్టణంలో బీసిలను బెదిరించి నువ్వు ఆర్థికంగా స్థిరపడింది నిజం కాదా అని నిలదీశారు.మాంగళ్య షోరూం లాంటి కోర్పోరేట్ సంస్థలకు అనుకూలంగా మారి ధర్మవరంలో చేనేతలను పండుగరోజు వ్యాపారాలులేకుండా చేసినఘనత నీదేనన్నారు. ఇందుకోసం చేనేతలు నీదగ్గరకువస్తే ఏంమాట్లాడావో గుర్తు చేసుకోవాలన్నారు.ప్రతి రోజు గుడ్ మార్నింగ్ అని ఫోటోలు,వీడియోలు తీసుకుంటూ సోషియల్ మీడియాలో వైరల్ చేసుకునే నువ్వు వాటి మీద ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యల మీద పెట్టి ఉంటే ఎప్పుడో పరిష్కారం మరోవైపు మా నమ్మకం నువ్వే జగన్ అని అంటించే స్టిక్కర్ల డబ్బుతో రోడ్ల సమస్య తీర్చవచ్చున్నారు.

**కులాల మధ్య చిచ్చు పెట్టవద్దు..టిడిపి బీసిల పార్టీ**

ధర్మవరంలో శ్రీరామ్ గెలిస్తే రెడ్లను ఒక్కరిని కూడా ఉండనివ్వరని నీ అనుచరుల చేత ప్రచారం చేయిస్తున్నావని ఇలా కులాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు.నేను అన్ని కులాల కోసం పోరాడిన కుటుంబం,ప్రాంతం నుంచి వచ్చానని మాకు రెడ్లు ఎప్పుడు శత్రువులు కాదన్నారు.రెడ్ల గురించి ఇంత ప్రేమ వలకబోస్తున్న కేతిరెడ్డి అండ్ కో ఇదే రెడ్ల మీద దాడులు జరిగినప్పుడు మీరు ఎందుకు స్పందించలేదన్నారు.చంద్రబాబు అరెస్టు తర్వత రాష్ట్రంతో పాటు దేశంలో అన్ని ప్రాంతాల్లోనూ అన్ని వర్గాలు నిరసనలు తెలియజేశారన్నారు.ఒక్క ధర్మవరంలోనే టిడిపి నిరసనల్లో పాల్గొన్న వారి మీద మీరు పెట్టించిన కేసులను చూడాలన్నారు.ఇప్పటికైనా ఏదో వివేకానందుని తరహాలో ఫోటోలు ఇవ్వడం మానేసి ప్రజా సమస్యల మీద ఫోకస్ పెట్టాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్‌తో పాటు నాయకులు రవూఫ్,కమతం కాటమయ్య,రహీం పాల్గొన్నారు.

## రామగిరిని కరువు మండలంగా ప్రకటించాలి

రామగిరి, నవంబర్ 6 ప్రభాతవార్త



వినాయక విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

మండలాన్ని కరువుమండలంగా ప్రకటించాలని ఏపిరైతుసంఘం ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్‌కు వినతిపత్రం అందించేందుకు రాగా కార్యాలయంలో ఎవరు లేకపోవడంతో వినాయక కవిగ్రహానికి వినతిపత్రం అందజేశారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జేవిరమణ మాట్లాడుతూ..మండలంలో కరువు తాండవం చేస్తోందని, వైసీపీ నాయకులకు రైతులపట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే కరువు మండలంగా ప్రకటించాలన్నారు. పశుగ్రాసం కూడా లేక ఇబ్బందులు పడుతున్నారని, పశుగ్రాసాన్ని సబ్సిడితో అందిస్తూ గడ్డి కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పాలకపక్షానికి బుద్ది రావాలని వినాయకున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి ముత్యాలప్ప, నాయకులు శ్రీనివాస్‌నాయక్, గోపాల్, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు విజన్ ఉన్న నేత

రామగిరి, నవంబర్ 6 ప్రభాతవార్త



భవిష్యత్తుకు గ్యారెంటీలో పాల్గొన్న టీడీపీ నాయకులు

టిడిపి అధినేత చంద్రబాబునాయుడు విజన్ ఉన్ననేత అని టిడిపి నాయకులు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పి.కొత్తపల్లిలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మనవడు పరిటాల రవీంద్ర పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలను టీడీపీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ.. చంద్రబాబునాయుడును సీఎం చేయడం, పరిటాల సునీతను ఎమ్మెల్యేగా చేయడం లక్ష్యంగా పెట్టుకుని మనందరం పని చేయాలన్నారు. చంద్రబాబు సీఎం అయితే ఆయన ప్రకటించిన మేనిఫెస్టో మహిళలకు జరిగేలబ్ది తదితరవాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ సుధాకర్, ప్రధాన కార్యదర్శి మారుతీ ప్రసాద్, నాయకులు సుబ్బరాయుడు, సుబ్బు,బోయరామాంజినేయులు, శ్రీనివాసులు, శివకుమార్, వెంకటేష్, నాగభూషణ, బెస్త మల్లికార్జున, కోడిరామ్మూర్తి, ఇనాయతుల్లా, వడ్డేఅంజి,నారాయణ,నరసింహులు,చిత్తరంజన్ పాల్గొన్నారు.

## అన్నదాత కంటే కన్నీరు పెట్టిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

**- కరువు కబలించిన రైతు గోడు పట్టదా.. - తేదేపా మాజీ మంత్రులు**

**రొద్దం, నవంబర్ 6 ప్రభాతవార్త** : ప్రజల పక్షాన పోరాడే నేతలపై అక్రమ కేసులు బనాయించడం తప్ప వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అన్నం పెట్టే అన్నదాత కంట కన్నీరు పెట్టించడం మంచిది కాదని రాష్ట్రంలో కరువు కబళిస్తుంటే రైతు సమస్యలు క నిపించ లేదని మాజీ మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు చంద్రమోహన్‌రెడ్డి నిమ్మల కిష్టప్ప సత్యసాయిజిల్లా తేదేపా అధ్యక్షులు బికె పార్థసారధి. వైసీపీ ప్రభుత్వంపై మండి పడ్డారు. మండల పరిధిలోని శేషాపురం గ్రామానికి చెందిన రైతు శ్రీనివాసులు ఖరీఫ్‌లో ఆరు ఎకరాలకు వేరుశనగవిత్తడం జరిగింది. విత్తనాలు వేసినప్పటి నుంచి పదును వర్షం రాకపోవడంతో పంట మొత్తం ఎండిపోయింది. తేదేపా నాయకులు సోమవారం రైతు శ్రీనివాసులు పొలాన్ని సందర్శించి వివరాలు తెలుసుకోగా ఎకరానికి 25వేల రూపాయలు పెట్టుబడి ఆరు ఎకరాలు పంట వేయడం జరిగిందని ఈ లెక్కన విత్తనం విత్తనప్పటి న ఉంచి ఇప్పటి దాకా దాదాపు రెండు లక్షలు పె ట్టుబడి పెట్టామని తెలియజేశారు. ఈ సందర్భంగా తేదేపా మాజీ మంత్రులు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ.. తేదేపా హయాంలో క్రాఫ్ ఇన్సురెన్స్, ఇన్‌పుట్ సబ్సిడి రైతులకు ఎప్పుడూ నష్టం వాటిల్లినప్పటికి ఎప్పటికప్పుడు అధికారులను పొలాల కెళ్లి పంట నష్టం అంచనావేసి పైఅధికారులకు నివేదికలో పంపించేవారని ఇప్పటి ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాలు ఉత్సవ విగ్రహాల మాదిరిగా ఉండిపోయాయాని వ్యవసాయ అధికారులు ప్రజా ప్రతినిధులు గ్రామాల్లోకి వెళ్లి రైతులు సమస్యలు తెలుసుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని తేదేపా హయాంలో అనంతపురం జిల్లాకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి బిందు, తుంపర సేద్యం 90 శాతం రాయితీతో రైతులకు పరికరాలు అందించమని అలాగే రాయితీ ట్రాక్టర్లు రైతుకు సంబంధించిన పరికరాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేవని వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత దోచుకోవడం దాచుకోవడం ఎవరైనా ఎదురు తిరిగితే వారి మీద కక్ష సాధింపు చర్యలు సాధజంచి కేసులు పెట్టి ఇ బ్బందులు పెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాలవ శ్రీనివాసులు, శ్రీనివాస్‌రెడ్డి, ఉమామహేశ్వరనాయుడు, జివిపి నాయుడు సవితమ్మ, రుద్దంనరసింహులు, శుబ్బరత్నమ్మ, నరహరి, అనసూయ, చిన్నమయ్య,వెంకటరాముడు,మాధవనాయుడు,చంద్రమౌళి,టైలర్ ఆంజినేయులు, ఈసీ హరీష్, మురళీరాము, సర్పంచులు మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, రైతులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ మైనార్టీ నాయకుడు పామిడి నూర్

ఉరవకొండ, నవంబర్ 6 ప్రభాతవార్త



పామిడి నూర్‌కు కండువాకప్పి ఆహ్వానిస్తున్న దృశ్యం

పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకుడు పామిడి నూర్ సోమవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. జిల్లా కేంద్రం అనంతపురంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి స్వగృహంలో ఆయన పార్టీలో చేరగా పార్టీ యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై.ప్రణయ్‌రెడ్డి ఆయనకు కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం నూర్‌మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ముస్లీంలఅభ్యున్నతికి ప్రత్యేకంగా కృషిచేస్తున్నారని విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పార్టీలకు అతీతంగా అందరి అభివృద్ధిని కాంక్షించే వ్యక్తని ఆయన పట్టణంలో ముస్లీం మైనార్టీల అభ్యున్నతికి ఎంతో తోడ్పాటు అందిస్తూ నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఈ అంశాలు తనను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ఆకర్షించాయన్నారు. పార్టీ పటిష్టతకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మైనార్టీ నాయకులు పామిడి సలీమ్, పామిడి జాకీర్, హుసేన్, నిజాంతోపాటు యం.బసవరాజు పాల్గొన్నారు.

## వై.వి.మల్లారెడ్డిను సన్మానించిన జై కిసాన్ ఫౌండేషన్

ఉరవకొండ, నవంబర్ 6 ప్రభాతవార్త



ఆర్డీటీ ఏఎఫ్ డైరెక్టర్ వై.వి.మల్లారెడ్డిను సన్మానించిన దృశ్యం

మెట్ట వ్యవసాయంలో విశేష కృషి చేసినందుకుగాను ఇటీవల వైఎస్సార్ జీవిత సాఫల్య పురస్కారం అందుకున్న ఆర్డీటీ ఏఎఫ్ డైరెక్టర్ వై.వి.మల్లారెడ్డిను జై కిసాన్ ఫౌండేషన్ ఘనంగా సన్మానించింది. సోమవారం జిల్లా కేంద్రం అనంతపురంలో ఆయన్ను కలిసిన ఫౌండేషన్ ఛైర్మెన్ నాగమల్లి ఓబులేష్ ఏఆర్ అడిషనల్ ఎస్పీ హనుమంతుతో కలిసి షాలువాకప్పి సన్మానించారు. ఈ సందర్భంగా నాగమల్లి ఓబులేష్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయాభివృద్ధికి వై.వి.మల్లారెడ్డి ఎంతో కృషి చేశారని కొనియాడారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మతిస్థిమితంలేని మహిళకు చికిత్స చేయించిన ఆపద్బాంధవ ట్రస్టు

ఉరవకొండ, నవంబర్ 6 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ మతిస్థిమితం సరిగ్గాలేని మహిళను ప్రభుత్వాసుపత్రికి తరలించిన ఆపద్బాంధవ ట్రస్టు ఆమెకు దగ్గరుండి చికిత్స చేయించి మానవత్వాన్ని చాటుకుంది. పట్టణ శివారు అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో సోమవారం ఉదయం ద్విచక్రవాహనం అటుగా వెళుతున్న మతిస్థిమితంలేని మహిళను ఢీకొంది. దీంతో సదరు మహిళతోపాటు ద్విచక్రవాహనంలో ప్రయాణిస్తున్న తండ్రీ కొడుకులకు కూడా తీవ్రగాలయ్యాయి. గాయపడిన తండ్రీ కొడుకులు వైద్యం కోసం ఆసుపత్రికి వెళ్లగా వాహనం ఢీకొని తీవ్రంగా గాయపడిన మతిస్థిమితంలేని మహిళ గూర్చి ఎవ్వరూ పట్టించుకోలేదు. దీంతో ఆమె దాదాపు గంటపాటు రోడ్డుపైనే పడి ఉందని సమాచారం అందుకున్న ఆపదాబ్రంధవ ట్రస్టు ఛైర్మెన్ వేల్పుల మురళి, ట్రస్టు సభ్యులు కృష్ణ, నూర్, నవీన్ తదితరులతో కలిసి వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని గాయపడ్డ మహిళను ఆటోలో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. అనంతరం మతిస్థిమితం సరిగ్గాలేని మహిళ గూర్చి ఆరా తీసి ఆమె సోదరుడు, లత్తవరం గ్రామానికి చెందిన సురేష్‌కు అప్పగించారు. మానవత్వం చాటుకున్న ఆపద్బాంధవ ట్రస్టును బాధితురాలి కుటుంబ సభ్యులు, స్థానికులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బీజేపీ గిరిజన మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మూడ్ కేశవనాయక్

ఉరవకొండ, నవంబర్ 6 ప్రభాతవార్త



బీజేపీ గిరిజన మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన మూడ్ కేశవనాయక్

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) గిరిజన మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఉరవకొండ పట్టణానికి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు మూడ్ కేశవనాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ ఎస్టీ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర కాఫీ బోర్డు సభ్యుడు కురస ఉమామహేశ్వర రావు ఉత్తర్వులు వెలువరించారు. ఈ సందర్భంగా మూడ్ కేశవనాయక్ మాట్లాడుతూ గిరిజన మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తనకు వరుసగా రెండోసారి అవకాశాన్ని కల్పించారని పార్టీ పెద్దల నమ్మకాన్ని నిలబెట్టుకొని పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దగ్గుపాటి పురంధేశ్వరి, గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కురస ఉమామహేశ్వర రావు, జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈక్రమంలోనే సోమవారం ఆయన జిల్లా అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసులును మర్యాదపూర్వకంగా కలుసుకొని షాలువాకప్పి సన్మానించారు. ఆయన వెంట గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షులు రంజిత్ చౌహాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## మజ్దూర్‌యూనియన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



కార్మికులు ర్యాలీ చేస్తున్న దృశ్యం

గుత్తి, నవంబర్ 6 ప్రభాతవార్త

సికింద్రాబాద్ క్రెడిట్ సొసైటీలో ఎన్నికల్లో దక్షిణమధ్యరైల్వే యూనియన్ తరుపున 28 డిలికేట్ల స్థానాలకు జరిగిన పోటీల్లో ఏకంగా 28 స్థానాల్లో గెలవడం పట్ల యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. రైల్వేస్టేషన్ నుండి జ్యోతిబాపూలే విగ్రహం వరకు కార్మికులు పతాకాలు చేతబూని బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. కార్మికుల సంక్షేమం మజ్దూర్‌యూనియన్‌తో సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ కార్యదర్శి విజయ్‌కుమార్, కోశాధికారి శర్మ, నారాయణ, రమణ, రామాంజినేయరెడ్డి, శేఖర్‌బాబు, సుధీర్, ప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం విజేతలు దాదాఖలందర్, నయిబ్‌రసూల్, రితేష్‌కుమార్, శివకృష్ణలను ఘనంగా సత్కరించారు.

